# వెళ్లి రావయ్యా..గణపయ్యా

నారాయణపేట: జిల్లా కేంద్రంలోని బాబా కాలనీలో వినాయక చవితిన ప్రతిష్ఠించిన గణనాథుడి లడ్డును వేలం వేశారు. గత మూడేళ్లుగా లడ్డును దక్కించుకున్న బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు దమోదర్‌గౌడ్ కుమారుడు ప్రసాద్‌గౌడ్ ఈ సారి సైతం రూ.51 వేలు వేలంలో పాటపాడి దక్కించుకున్నారు. కమిటీ నిర్వాహకులు ఆయనను శాలువాతో సన్మానించి లడ్డును అందజేశారు. తిరుపతయ్య, సత్యనారాయణ, కుర్మయ్య, రాకేష్, గోపాల్‌రెడ్డి, కృష్ణ, కృష్ణారెడ్డి, కాశీనాథ్ పాల్గొన్నారు.

మక్తల్: పట్టణంలోని మంగళవారం వినాయక విగ్రహ నిమజ్జన ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రోజుల నుంచి పూజలందుకున్న గణనాథుడికి ప్రత్యేకంగా పూజలుచేసి గ్రామ పురవీధుల గుండా ఊరేగింపు చేశారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తూ వినాయక విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు. అంతకుముందు పట్టణంలోని మండపాల వద్ద భక్తులకు అన్నదానం చేశారు. శాంతినికేతన్ పాఠశాలల్లో వినాయకచవితి సందర్భంగా విద్యార్థులకు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలను నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు బహుతులను ప్రధానం చేశారు.

మరికల్: మండలంలో తొమ్మిదిరోజుల పాటు పూజలు అందుకున్న వినాయకులు మంగళవారం భక్తిశ్రద్ధలతో నిమజ్జనానికి తరలించారు. ఈమేరకు భక్తులు భజన, అడగుల భజన, కొలటాలు, నృత్యాలు చేస్తు కొన్నింటిని మరికల్ పెద్ద చెరువు, బండర్‌పల్లి వాగులో, జూరాల ప్రాజెక్టుకు నిమజ్జనానికి తరలించారు.

దామరగిద్ద: మండలంలోని మద్దెల్‌బీడ్ తదితర గ్రామాల్లో వినాయక నిమజ్జనోత్సవాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం గ్రామంలోని ప్రధాన కూడలి లడ్డూవేలం పాట నిర్వహించి కొండపల్లి చెరువులో వినాయకులను నిమజ్జనం చేశారు. అంతకుముందు మద్దెల్‌బీడ్‌లో రామ మందిర్ వినాయకుడి లడ్డూ రూ. 30 వేలకు వేలంపాటలో గ్రామానికి చెందిన బాలప్ప పొందాడు. హనుమాన్ మందిర్ వినాయకుడి లడ్డూ రూ. 23 వేలకు పిచ్చుగుండ్ల అంజిలప్ప దిక్కించుకోగా, శాంతినగర్, యాదవ సంఘం వినాయకుడి లడ్డూ రూ. 20వేలకు మాదవరెడ్డి, కిష్టప్ప పొందారు. అంబేడ్కర్ యువజన సంఘం లడ్డూ రూ. 18500లకు బాలప్ప, రూ. 18 వేలకు నర్సప్ప, ఈశ్వర్‌నగర్ వినాయకుడి లడ్డూ రూ. 16500కు నరేష్ పొందారు. భగవంతురెడ్డి, బాలప్ప, బసిరెడ్డి, గోపాల్, రాఘవేందర్‌రెడ్డి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.


నారాయణపేటలో లడ్డును దక్కించుకున్న ప్రసాద్‌గౌడ్‌ను సన్మానిస్తున్న నిర్వాహకులు


మక్తల్‌లో..

### భక్తిశ్రద్ధలతో వినాయకుడి పూజలు

నారాయణపేట రూరల్: పట్టణంలో ప్రతిష్ఠించిన గణనాథులకు మంగళవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సత్యసాయి కాలనీ, శాతవాహనకాలనీ, సరాఫ్‌బజార్ మండపాల్లో భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. మండలంలోని సింగారంలో వీహెచ్‌పీ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు.

### వినాయక నిమజ్జనానికి గట్టి బందోబస్తు

ఊట్కూరు: మండలంలోని నిమజ్జనం సందర్భంగా మంగళవారం గట్టిబందోబస్తును నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ గోకరి తెలిపారు. మండలంలోని 20వినాయక మండపాల వద్ద ప్రధాన కూడలీలలో పోలీసుబందోబస్తును ఏర్పాటుచేసినట్లు తెలిపారు. బందోబస్తులో డీఎస్పీ, నలుగురు సీఐలు, పదిమంది ఎస్ఐలు పాల్గొనున్నట్లు ఆయన తెలిపారు.


మరికల్‌లో ..


నారాయణపేట సత్యసాయి కాలనీలో మహిళలు..

# ఐలమ్మ స్ఫూర్తిని కొనసాగిద్దాం

నారాయణపేట: తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ అని రజక సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్, కార్యదర్శి సాయిబన్న, సీపీఎం జిల్లా నాయకులు గోపాల్ అన్నారు. ఐలమ్మ జయంతి సందర్భంగా పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం నర్సిరెడ్డి చౌరస్తా వద్ద ఐలమ్మ చిత్రపటానికి వారు నివాళులర్పించి మాట్లాడారు.. తెలంగాణలో వెట్టి చాకిరి విముక్తి కోసం దున్నేవాడికి భూమి దక్కాలని సాగిన సాయుధ రైతాంగ పోరాటం దేశం నలుమూలల వ్యాప్తి చెందిన పోరాటంలో ఐలమ్మ పాత్ర కీలకమన్నారు. అనంతరం రజక సామాజిక వర్గంలో ప్రభుత్వ ఉద్యోగాలు, మెడిసిన్ ఇంజనీరింగ్‌లలో ప్రతిభ చాటిన విద్యార్థులను సన్మానించి అభినందించారు. కార్యక్రమలో రిటైర్డ్ టీచర్ ఎల్లప్ప, టీచర్ వెంకటప్ప, పటేల్ నర్సింహులు, తిరుపతయ్య, జగన్నాథం, లలితమ్మ, రాములు, బాలు, సురేష్,నాగేష్, సర్పంచ్ మహిపాల్ పాల్గొన్నారు.

ధన్వాడ: మండల కేంద్రంలో కిష్టాపూర్‌లో మంగళవారం ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. పంచాయతీ కార్యలయం వద్ద ఆమె చిత్రాపటానికి నివాళులర్పించారు. ధన్వాడలో ఐలమ్మ విగ్రాహం ఏర్పాటు చేసేందుకు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అమరేందర్‌రెడ్డి, ఎంపీటీసీ ఉమేష్, పట్టెల్ నర్సింహులు, ఉదయభాను, సత్యనారాయణ, బాల్‌రెడ్డి, నరేందర్‌గౌడ్, సునీల్‌రెడ్డి, రాములు, బాలయ్య, సాయిలు, వెంకట్‌రెడ్డి, వెంకటయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

మరికల్: మండలంలోని మంగళవారం చాకలి ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి రజక సంఘం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి ఆమెచిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ కోసం ఆమెచేసిన పోరాట పట్టిమాలను గుర్తు చేసుకున్నారు. బుచ్చప్ప, చిన్నబాలు, గోవర్ధన్, తిరుపతయ్య, గోపాల్, శేఖర్, రాజేష్, రామస్వామి, ఉస్సేన్, రాములు, నాగరాజులు పాల్గొన్నారు.


చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ఊట్కూరు: మండలంలోని మంగళవారం ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులిర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ సూర్యప్రకాష్‌రెడ్డి, ఎంపీడీఓ రమేష్‌కుమార్, సూపరింటండెంట్ శమీమ్‌సుల్తానా, వెంకటేష్, బాలప్ప, రణవీర్, రాజు, హరి పాల్గొన్నారు.

నర్వ: మండలంలోని మంగళవారం ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని ఐలమ్మ కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వీణావతి, సర్పంచ్ పెద్దింటి సంధ్య, నర్సింహారెడ్డి, జగన్నాథం, బుచ్చన్న, బొజ్జన్న, లంకాల అంజి, లక్ష్మణ్, రవికుమార్, నర్సింహులు పాల్గొన్నారు.

మాగనూర్: వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని మండల కేంద్రంలో రజకసంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆనంద్‌గౌడ్, నర్సింహారెడ్డి, వాకిటి శ్రీనివాసులు, ఆంజనేయులు, కృష్ణయ్య, నవీన్, వెంకటేష్, నరేష్, మహదేవ్, అభిలాష్, మారుతి, నాగేష్, లింగప్ప తదితరులు పాల్గొన్నారు.


మరికల్‌లో చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

## క్లుప్తంగా

### ఇంటింటికీ మట్టి సేకరణ



మాగనూర్: దేశరక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన వారిని స్మరించుకునేందుకు మేరి మట్టి–మేరీ దేశ్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని 16 పంచాయతీల పరిధిలో ప్రజాపతినిధులు, అధికారుల ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి కలశాలలో మట్టిని సేకరించి, మేరి మట్టి–మేరీ దేశ్ కార్యక్రమం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### బాలికలకు ఉచిత సైకిళ్ల పంపిణీ



మాగనూర్: మండల పరిధిలోని అమ్మపల్లి, పర్మన్‌దొడ్డి గ్రామాలకు చెందిన బాలికలకు వీజేఆర్ ఫౌండేషన్ అధినేత వర్కటం జగనాథ్ రెడ్డి ఉచిత సైకిళ్లపంపిణీ చేశారు. ఈమేరకు.. ఆయన మాట్లాడుతూ.. వడ్వాట్ జెడ్పీపాఠశాలకు కాలినడకన వచ్చేపదోతరగతి విద్యార్థుల కోసం సైకిళ్లను అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేద విద్యార్థులు చక్కగా చదువుకుని ఉత్తమఫలితాలు సాధించాలన్నారు. వీజేఆర్‌ఫౌండేషన్ మీకు అండగా ఉంటుందన్నారు. ఈ గ్రామస్తులు కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

### పూర్వ విద్యార్థికి సన్మానం



మాగనూర్: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నతపాఠశాల పూర్వ (2019 పదోతరగతి) విద్యార్థి హరీష్ ఇటీవల ఖమ్మం జిల్లాలో జరిగిన ఆర్మీ అగ్నిపథ్ ర్యాలీలో ఆర్మీఉద్యోగానికి ఎంపిక కావడంతో మంగళవారం హెచ్ఎం నర్సింహులు ఆధ్వర్యంలో హరీష్‌కు శాలువాతో సన్మానించారు. ఆయన మాట్లాడుతూ.. తమ పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థి దేశరక్షణకోసం ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

### నేడు కొండాలక్ష్మణ్ బాపూజీ జయంతి

నారాయణపేట: ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని బుధవారం ఉదయం 10:30 గంటలకు కలెక్టరేట్ ప్రజావాణి హాలులో నిర్వహిస్తున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి కృష్ణమచారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాయకులు, అధికారులు, ప్రజలు సకాలంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

### నూతన జీహెచ్‌ఎంలకు సన్మానం



నారాయణపేట రూరల్ : జిల్లా కేంద్రంలోని నాలుగు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో మంగళవారం బాధ్యతలు స్వీకరించిన జీహెచ్‌ఎంలు సత్యనారాయణ, వేణుగోపాల్, ఆయూబ్, సత్యనారాయసింగ్‌లను పీఆర్టీయూ నాయకులు కలుసుకుని సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. సంఘం ఎల్లవేళల సహకరిస్తుందని, విద్యారంగ అభివృద్ధికి కలిసి పనిచేస్తామని చెప్పారు. అలాగే పట్టణంలోని గ్రౌండ్, గర్ల్స్, మార్కెట్‌లేన్, పీహెచ్‌ఈఎస్ ఉన్నత పాఠశాలలో పీఆర్టీయూ సభ్యత్వ నమోదు చేపట్టారు. కార్యక్రమంలో రఘువీర్, వాణిశ్రీ, నరేష్, ప్రకాష్, అరవింద్, విజయ్, కృష్ణయ్య, వెంకటేశ్వర్లు, శంకర్, సత్యనారాయణ, రాంచంద్రారెడ్డి పాల్గొన్నారు.

### అర్చకులకు సన్మానం

ఆత్మకూర్: మండలంలోని పిన్నంచర్లలో మన ఊరు, మన గుడి, మన అర్చకుడు కార్యక్రమంలో భాగంగా మంగళవారం అర్చకులను ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ధూప దీప నైవేద్య అర్చక సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మీకాంతాచార్యులు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఆలయాలను సందర్శిస్తూ అర్చకుల సమస్యలను తెలుసుకోవడంతో పాటు అక్టోబర్ ఒకటవ తేదీ నుంచి మూడో తేదీ వరకు జిల్లాకేంద్రంలో శిక్షణ నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో నటరాజ్, బాల్‌లింగయ్య, వెంకటయ్య, వెంకోబా, శ్రీధర్‌ఆచారి, భీమ్‌సేన్‌రావ్, రవికుమార్, శ్రీహరి, సర్పంచ్ విజయలక్ష్మి తదితరులు ఉన్నారు.

# సక్రమంగా సరుకులు అందజేయాలి


డీలర్లతో సమీక్ష నిర్వహిస్తున్న తహసీల్దార్

కోస్గి: ప్రభుత్వం రేషన్‌దుకాణాల ద్వారా అందిస్తున్న సరుకులను లబ్ధిదారులకు సక్రమంగా అందించాలని తహసీల్దార్ శ్రీనివాసులు సూచించారు. ఈ మేరకు మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రేషన్‌డీలర్లతో సమీక్షసమావేశం నిర్వహించి మాట్లాడారు.. ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న ఈకేవైసీ నమోదును డీలర్లు సక్రమంగా నిర్వహించాలన్నారు. కేవైసీ నమోదులో లబ్ధిదారులకు ఉన్న అనుమానాలను నివృత్తిచేయాలని, ప్రతి నెల విధిగా రికార్డులు నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ సుభాష్‌రెడ్డి, మండల పరిధిలోని డీలర్లు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

నారాయణపేట: అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తున్న ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి విడనాడాలని జిల్లా కార్యదర్శి బాల్‌రాం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక మున్సిపల్ పార్కు వద్ద నిరవధిక సమ్మెలో భాగంగా ఆయన మాట్లాడారు.. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ, రీటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ పెంపు తదితర డిమాండ్స్ పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కాశప్ప, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి, పవన్, నరేష్, హెల్పర్స్ యూనియన్ నాయకులు చక్రవేణి, ఇందిర, సావిత్రి బాయి, విజయలక్ష్మి, పద్మ, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

మక్తల్: అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని పట్టణంలో ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట చేపడుతున్న సమ్మె మంగళవారంతో 16వ రోజుకు చేరింది. స్థానిక అంబేద్కర్ చౌరస్తాల్లో మానవహారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అంగన్‌వాడీ టీచర్స్, ఆయాలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, ప్రమాద, ఆరోగ్య బీమా వంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకుడు ఆంజనేయులు, జిల్లా నాయకులు నర్సింహ, మండల కన్వీనర్ గోవింద్‌రాజు, ఏఐటీయూసీ నర్సింహ, విజయలక్ష్మి, జమున, మంజుల, రాధిక, శ్రీలత, జయమ్మ, కవిత, సుకన్య, సునీత, మల్లమ్మ, భాగ్యమ్మ, లింగమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.


సమ్మెలో మాట్లాడుతున్న బాల్‌రాం

మద్దూరు: సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేపట్టినా అంగన్‌వాడీలు, ఆయా మంగళవారం పాతబస్టాండ్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. అంగన్‌వాడీలు శశికళ, పుష్ప, అనిత మాట్లాడుతూ.. గత 16 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ రాకపోవడం శోచనీయమన్నారు. ఇతర రాష్ట్రాల్లో లాగా మాకు కూడా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సుగుణ, ఉమాదేవి, భాగ్యమ్మ, శ్రీవాణి పాల్గొన్నారు.

### ఎగ్జిక్యూటీవ్ మెంబర్‌గా గోపాలం ఎంపిక

మక్తల్: రాష్ట్ర సైక్లింగ్ అసోషియేషన్ ఎగ్జిక్యూటీవ్ మెంబర్‌గా మక్తల్‌కు చెందిన రిటైర్డ్ పీఈటీ గోపాలంను మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రంగారెడ్డి జిల్లా నాగారం మల్లారెడ్డి పామ్ హౌజ్‌లో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్‌యాప్, న్యాయవాది మల్లారెడ్డి, ఎన్నికల అబ్జర్వార్ జార్ఖండ్ సైక్లింగ్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. రాష్ట్ర మెంబర్‌గా ఎన్నికైన గోపాలంను పలువురు అభినందించారు.


గోపాలంను సన్మానిస్తున్న నాయకులు

### యువకులకు దుస్తుల అందజేత


యువకులకు దుస్తులు అందజేస్తున్న యజమానులు

కోస్గి: మండల పరిధిలోని చెన్నారంలో వినాయక నిమజ్జనం సందర్భంగా మంగళవారం ఉత్సవకమిటీ యువకులకు పట్టణంలోని గణేష్ క్లాసిక్ మెన్స్‌వేర్ తరుపున ఉచిత దుస్తులను అందజేశారు. ఈ మేరకు మంగళవారం గ్రామంలోని వినాయక మండపానికి వెళ్లిన దుకాణ యజమానులు రఘురాం, నరేష్‌యాదవ్ యువకులకు ప్రత్యేకదుస్తులు అందజేశారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు యువకులు పాల్గొన్నారు.

### ఏఎన్‌ఎంలను రెగ్యులరైజ్ చేయాలి


పుష్పలతకు వినతిపత్రం అందజేస్తున్న ఏఎన్‌ఎంలు

మక్తల్: సెకండ్ ఏఎన్‌ఎంలను రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ పుష్పలతకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు.. జిల్లా ప్రధాన కార్యదర్శి కొండన్న మాట్లాడుతూ.. సమస్యలను పరిష్కరించకుంటే ఉద్యమబాట చేపడుతామన్నారు. కేసీఆర్ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వెంకటేశ్వరమ్మ, చంద్రకళ, మణెమ్మ, శశికళ, లలిత, అనసూయ పాల్గొన్నారు.

# ఆశలకు కనీస వేతనం అమలు చేయాలి


నారాయణపేటలో నిరసన వ్యక్తం చేస్తున్న ఆశాకార్యకర్తలు

నారాయణపేట: ఆశలకు కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని కోరుతూ రెండో రోజూ జిల్లా కేంద్రంలో మున్సిపల్ పార్కు వద్ద మంగళవారం సమ్మె కొనసాగింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రాం మాట్లాడుతూ.. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశలకు పారితోషికం రద్దుచేసి వేతనం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాలమణి, నాగమణి, రాధిక, జయలక్ష్మి, పాల్గొన్నారు.

కోస్గి: ఆశలకు కనీసవేతనం రూ. 18వేలు అమలు చేయాలని నిరవధిక సమ్మెలో భాగంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట రెండోరోజు నిరవధిక సమ్మె చేపట్టారు. సంఘం మండల ప్రతినిధులు మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలుచేస్తున్న ఆరోగ్య పథకాలు గ్రామీణస్థాయి వరకు అందడంతో ఆశకార్యకర్తల కృషి ఎనలేనిదన్నారు. చాలిచాలని వేతనాలతో వెట్టి చాకిరి చేస్తున్న ఆశలకు కనీస వేతనాలు అందించడంతోపాటు ఇతర సౌకర్యాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో గుండుమాల్ పీహెచ్‌సీ పరిధిలోని ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

మాగనూర్: ఆశలకు కనీసవేతనం రూ. 18వేలు అమలు చేయాలని సీఐటీయూ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరవధిక సమ్మెలో భాగంగా మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట రెండోరోజు నిరవధిక సమ్మె చేపట్టారు. సీఐటీయూ జిల్లా కోకన్వీనర్ ఆంజనేయులు మాట్లాడుతూ.. ఆశలకు ఉద్యోగభద్రత, హెల్త్‌కార్డులు ఇవ్వాలని, రిటైర్మెంట్ సౌకర్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, శాంతమ్మ, రేణుక, పద్మమ్మ, వెంకటమ్మ, అనురాధ, శృతి, అనిత, పార్వతమ్మ, కృష్ణవేణి, సరిత పాల్గొన్నారు.


కోస్గిలో..

దన్వాడ: ఆశలకు వేతనాలు పెంచాలని సీఐటీయూ జిల్లా నాయకులు కృష్ణయ్య అన్నారు. ఆశలు తమ సమస్యలు పరిష్కరించాలని చేపడుతున్న నిరవధిక సమ్మె రెండోరోజుకు చేరింది. ఈ మేరకు మాట్లాడుతూ.. ఆశలకు రూ.18వేలు కనీసవేతనం అందించాలన్నారు. కార్యక్రమంలో జ్యోతి, మౌనిక, సుమిత్ర, జయలక్ష్మి, పద్మమ్మ, వెంకటేశ్వరమ్మ, మంగమ్మ, నర్సమ్మ, మాసమ్మ, యదమ్మ, ఆంజిలమ్మ, చంద్రకళ పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలి

ఊట్కూరు: మధ్యాహ్న భోజనం కార్మికుల పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని ఏఐటీయూసీ జిల్లా నాయకులు వెంకటేష్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఎమ్మార్సీ భవనం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ మేరకు.. ఆయన మాట్లాడుతూ పాఠశాలలోని మధ్యాహ్నభోజన ఏజెన్సీలకు గత కొన్ని నెలలుగా బిల్లులు రాకపోవడంతో వారు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు వసంతమ్మ, చంద్రకళ, పద్మమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మార్సీ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

### భవన నిర్మాణ పనుల పరిశీలన


స్లాబ్‌పనులను ప్రారంభిస్తున్న వార్డుసభ్యులు

ధన్వాడ: మండలంలోని మంత్రోనిపల్లిలో పంచాయతీ కార్యాలయ నిర్మాణ పనులు చురుకుగా సాగుతున్నాయి. మంగళవారం ఏఈ ప్రవీణ్ పనులను పరిశీలించారు. ఉదయం స్లాబ్‌పనులు ప్రారంభించారు. పనులను నాణ్యతతో చేయాలని సూచించారు. నెలరోజులో భవన నిర్మాణం పూర్తి స్థాయిలో సిద్ధం చేస్తామని సర్పంచ్ శాంతమ్మ తెలిపారు. కార్యక్రమంలో వెంకటనర్సింహులు, నర్సింహులు, నారాయణ, వెంకటేష్ పాల్గొన్నారు.

### క్రీడాకారుల ఎంపిక


ఎంపికలో పాల్గొన్న విద్యార్థులు, ఆయా పాఠశాల ఉపాధ్యాయులు

మద్దూరు: స్కూల్‌గేమ్ ఫెడరేషన్ అధ్వర్యంలో జిల్లా స్థాయిలో నిర్వహించే వాలీబాల్, కబడ్డీ అండర్14, 17 క్రీడాకారుల ఎంపిక మంగళవారం నిడ్జింత ఉన్నతపాఠశాల ఆవరణలో నిర్వహించారు. మండలంలోని 9 ఉన్నత పాఠశాలలకు చెందిన దాదాపు 300మంది విద్యార్థులు ఈ ఎంపికకు హాజరైనట్లు హెచ్ఎం ఆంజనేయులు తెలిపారు. అండర్ 14 బాలికలు, బాలురు, అండర్ 17 బాలికలు, బాలుర జట్లను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ రెండు క్రీడలకు ఈ విభాగాల్లో 72 మంది విద్యార్థులను జిల్లా స్థాయిలో నిర్వహించే పోటీల్లో పాల్గొననున్నట్లు అయన పేర్కొన్నారు. పీఈటీలు అనంతసేన, బాల్‌రాజ్, ఉపాధ్యాయులు రఘు, లాజర్, సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

### బస్సుసౌకర్యం కల్పించాలని వినతి


సీఐకి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మద్దూరు: మండలంలోని అప్పిరెడ్డిపల్లి, అచ్చంపల్లి గ్రామాలకు బస్సుసౌకర్యం కల్పించాలని ఆ గ్రామానికి చెందిన పీడీఎస్‌యూ నాయకులు శ్రీహరి, అంజి తదితరులు పేటడీపో సీఐకి మంగళవారం వినతి పత్రం అందజేశారు. గ్రామంలోని బస్సురాకపోవడంతో ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. వెంటనే బస్సును ప్రారంభించాలని వారు సీఐని కోరారు.

### విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

మక్తల్: మండలంలోని గుడిగండ్లలో దండు బాల్‌రెడ్డికి చెందిన ఎద్దు విద్యుదాఘాతంతో మంగళవారం మృతిచెందింది. వ్యవసాయపొలంలో మేతమేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్‌ఘాతానికిగురై అక్కడిక్కడే మృతిచెందినట్లు రైతు తెలిపారు. ఎద్దు విలువ రూ. 50వేలు ఉంటుందని, ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని బాధిత రైతు కోరారు.